# అభివృద్ధికే ఓటువేయాలి

**ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**




ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, అక్టోబర్ 25 : తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం ప్రజాఆశీర్వాద సభలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని కొత్తగడిలో ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే ఆనంద్‌కు మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ 'మీతో నేను' కార్యక్రమంలో భాగంగా అధికారులను తీసుకొచ్చి గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. రాష్ట్రంలో 93లక్షల తెల్లరేషన్ కార్డు కుటుంబాలకు రూ.5లక్షల బీమా పథకం ద్వారా దీమాగా ఉందన్నారు. రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. రైతు బంధు ఎకరాకు రాబోయే రోజుల్లో రూ.16వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలో పుట్టిన మరో వ్యక్తి మనల్ని పాలించేందుకు వస్తుంటే చూస్తూ ఊరుకోవద్దని, తరిమి కొట్టాలన్నారు. స్థానికుడైన నన్ను గుర్తించి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. డిగ్రీ, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ పుష్పలతారెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, గోపాల్, కృష్ణారెడ్డి, కిరణ్‌పటేల్, నాయకులు రాజమల్లు, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, కమాల్‌రెడ్డి ఉన్నారు.



ప్రచారంలో పాల్గొన్న జనం

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



ప్రచారంలో మహిళకు మిషన్ భగీరథ నీటిని పట్టిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సబితాఆనంద్

మర్పల్లి, అక్టోబర్ 25 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను గెలిపించుకుని వికారాబాద్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబితా ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని పట్లూర్ గ్రామంలో సర్పంచ్ ఇందిరాఅశోక్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ మధుకర్, ఎంపీపీ లలితా రమేశ్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి మండల నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం తో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మంచి నీటి కోసం మహిళలు చాలా ఇబ్బందులు పడేవారని సీఎం కేసీఆర్ గుర్తించి గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా మంచి నీటిని అందించడంతో సమస్య తీరిందన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

వికారాబాద్, అక్టోబర్ 25 : వికారాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సబిత అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని 15వ వార్డు ఎన్నెపల్లిలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా గడపగడపకూ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఆప్యాయంగా పలుకరించారు. మహిళలు మంగళహారతులు పట్టుకొని బ్రహ్మరథం పట్టారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కాలనీ వాసులను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, పావని, ప్రవళిక, మంజుల, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, షఫీ, షకీల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనంద్ పర్యటనను విజయవంతం చేయాలి



నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేతలు

ధారూరు, అక్టోబరు 25 : బీఆర్ఎస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధారూరు మండల పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ధారూరు మండల అధ్యక్షుడు రాజునాయక్, మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని నాగారం, మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, పులిచింతల మడుగుతండా, శేరిగడ్డతండా, తదితర గ్రామాల్లో పర్యటించి పార్టీనాయకులు, కార్యకర్తలను కలిసి బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గురువారం జరిగే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే ప్రచార కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజునాయక్, ధారూరు వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్,నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరోత్తంరెడ్డి, రాజుగుప్త, సంతోష్‌కుమార్, అంజయ్య, ఖుద్రత్ అల్లి, ఖాసీమ్, కరీమ్, మునిరోద్దీన్, హరీష్‌రావు, లక్ష్మయ్య, అంజయ్య, నర్సింహారెడ్డి, శంకర్, వెంకటేశ్, బాలునాయక్ పాల్గొన్నారు.

**నేడు ధారూరు మండలంలో ..**

ధారూరు, అక్టోబర్ 25 : నేడు ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం బీఆర్ఎస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నిర్వహించనున్నట్లు ధారూరు మండల పార్టీ అధ్యక్షుడు రాజునాయక్, ప్రధానకార్యదర్శి కావలి అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధారూరు మండలంలో గురువారం ఉదయం 6:30లకు ధారూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, అనంతరం మండల పరిధిలోని మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, నాగారం, పులిచింతమడుగు తండా, గురుదొట్ల, అంపల్లి, దోర్నాల్ గ్రామాల్లోనూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మండల పరిధిలోని కుమ్మరిపల్లి, మైలారం, తరిగొప్పుల, నాగుసాన్‌పల్లి గ్రామాల్లోనూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ధారూరు జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ ధారూరు, హరిదాస్‌పల్లి చైర్మన్లు, డైరెక్టర్లు, రైతుబంధు సమితి కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన విభాగం అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బొంరాస్‌పేట, అక్టోబర్ 25 : మండలంలోని బొట్లవానితండా పరిధిలోని పూర్యానాయక్‌తండాలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఎంపీటీసీ తిరుపతయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్, బాలునాయక్, చందర్‌నాయక్ తదితరులు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చొరవతో తండాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోరాదని కోరారు. పట్నం నరేందర్‌రెడ్డిని రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. కార్యక్రమంలో పూల్‌సింగ్, శంకర్, విష్ణు, సూర్య, రమేశ్, రాజు, సురేష్ పాల్గొన్నారు.



పూర్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

### వేలంలో దుర్గామాత లడ్డూను

## సొంతం చేసుకున్న ముస్లిం యువకుడు

బొంరాస్‌పేట, అక్టోబర్ 25 : మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో బుధవారం బుధవారం సాయంత్రం నిర్వహించిన దుర్గామాత లడ్డూ వేలంలో ముస్లిం యువకుడు దూదేకుల అలీమొద్దీన్ పాల్గొని రూ.20,100లకు లడ్డూను సొంతం చేసుకున్నాడు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి వద్ద ఉంచిన లడ్డూ, చీరలను బుధవారం నిర్వాహకులు వేలం వేయగా, అలీమొద్దీన్ వేలంలో లడ్డూను సొంతం చేసుకుని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. నిర్వాహకులు అలీంకు లడ్డూను అందజేసి అభినందించారు.



అలీమొద్దీన్‌కు లడ్డూను అందజేస్తున్న నిర్వాహకులు

## ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యం



కోస్గి, అక్టోబర్ 25 : త్వరలో జరిగే సాధారణ ఎన్నికల సందర్భంగా ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదేశాల మేరకు కోస్గి పట్టణంలో సీఐ జనార్దన్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బుధవారం కోస్గి పట్టణంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత కల్పించడానికి, వర్గ బేధాలు లేకుండా సాయుధ పోలీస్ బలగలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు కోస్గి పోలీస్‌స్టేషన్ నుంచి ఈ ఫ్లాగ్ మార్చును ప్రాంభించి శివాజీ చౌరస్తా, రామాలయం, సైయ్యద్‌పహాడ్, ఎస్సీ కాలనీ, జాంద్ర కమ్యూనిటీహాల్, వివేకానంద చౌరస్తా వరకు మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాసులు, నరేశ్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.